విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

మంగళవారం 18 మార్చి, 2025 4 పేజీలు

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేసిన అల్పాహార విందులో ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ఏర్పాటు చేసిన అల్పాహార విందులో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, హర్యానా ఉత్తరప్రదేశ్ కు చెందిన పార్లమెంటు సభ్యులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జగత్ ప్రకాష్ నడ్డా, రామ్మోహన్ నాయుడు, ఇతర ఎంపీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఎండలు తీవ్రత దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: రోజురోజుకి ఎండలు తీవ్రమవుతున్న దృష్ట్యా వివిధ రంగాల్లో పనిచేసే కార్మికుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో వేసవి తీవ్రత దృష్ట్యా వివిధ ఇంజనీరింగ్ శాఖలు,డ్వామా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలను ఎండ వేడి ప్రభావం నుంచి రక్షించేందుకు అన్ని ముఖ్యమైన చర్యలు తీసుకోవాలన్నారు. కూలీలు పనిచేసే ప్రదేశంలో తాగునీటి సౌకర్యం కల్పించాలని, ఉచిత నీటి కియోస్క్లు ఏర్పాటు చేయాలన్నారు. కూలీలను, నిర్మాణ కార్మికులను మధ్యాహ్నం సమయంలో పని చేయకుండా చూడాలన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పుడు వాడగాల్పుల హెచ్చరికలను ముందుగా ప్రజలకు తెలియజేయాలన్నారు. పని ప్రదేశాల్లో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఇటుక బట్టీలు వంటి ఆరుబయట పని చేసే ప్రదేశాల్లో రోజువారీ కార్మికుల రక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత యాజమాన్యాలకు సూచించవలసిందిగా కార్మిక శాఖ అధికారిని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కూలీలు, కార్మికుల శ్రేయస్సు కోసం పనిచేయాలన్నారు. హీట్ స్ట్రోక్ నివారణ కోసం చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో హీట్ స్ట్రోక్ చికిత్స కోసం ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు హీట్ స్ట్రోక్ లక్షణాలు నివారణ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా మూగజీవాలను సైతం ఎండల వేడిమి నుండి రక్షించేందుకు పశు సంవర్ధక అధికారులు కృషి చేయాలన్నారు. వాటి సంరక్షణ విషయమై సంబంధిత పశు పోషకులు, రైతులకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా అగ్నిమాపక శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశం లో ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ వెంకట రమణ, డి ఆర్ ఒ ఉదయ భాస్కర్ రావు, డ్వామా పిడి గంగా భవాని, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జాప్యం లేకుండా ప్రజా సమస్యలు పరిష్కరించాలి: కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు డిఆర్‌వో ఉదయ భాస్కర్‌రావు, డ్వామా పీడీ గంగాభవాని, డిపివో శ్రీధర్‌రెడ్డి, జడ్పీ డిప్యూటీ సిఇవో మోహన్‌రావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై

2 లో

విదేశీ పెట్టుబడులపై భారత్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తెలియజేయాలి

- పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: దేశంలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తెలియ జేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం లోకసభలో పలు అంశాలపై ఆయన ప్రశ్నలు వేశారు. పిడబ్లుసి సర్వే ప్రకారం దేశం ప్రపంచం లోనే 5వ అత్యంత ఆకర్షణీయ మైన పెట్టుబడి గమ్యస్థానంగా మారిందన్న విషయం వాస్తవ మేనా అని ఆరా తీశారు. అయి తే 2020లో 4వ స్థానం నుండి 2022లో 5వ స్థానానికి, 20 23లో 9వ స్థానానికి పడిపోయి న కారణంగా ప్రభుత్వం ఈ స్థానాన్ని పదిలం చేసుకోవడానికి, ఈ ర్యాంకును మరింత ముందుకు తీసుకెళ్లేందుకు విధా నపరంగా తీసుకుం టున్న చర్యలు, అదనపు మూలధన వ్యయం, దేశీయ డిమాండ్ ఈ విష యంలో ఎంత వరకు సహా య పడతాయో తెలియజేయా లని కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. పిడబ్లుసి27వ వార్షి క గ్లోబల్ సర్వే ప్రకారం, భార తదేశం ప్రపంచంలో 5వ అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడి గమ్యస్థానంగా మారింద న్నారు. అయితే, ప్రైవేట్ సంస్థ లు, రేటిం గ్ ఏజెన్సీలు, ఇతర ప్రపంచ సంస్థలు ఎప్పటికప్పు డు భారత ఆర్థిక వ్యవస్థపై తమ సొంత అంతర్గత పరిశోధ నలను ప్రచురిస్తాయని, భారత ప్రభుత్వ అబి ప్రాయాన్ని సూచిం చవని తెలియజేశారు. భారతదేశంలో దేశ, విదేశీ పెట్టు బడులను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు.

2 లో

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు విస్తృత ఏర్పాట్లు

- ప్రత్యేక కంట్రోలు రూం ఏర్పాటు
- రైతులు 8520879979 నెంబర్‌ను సంప్రదించాలి
- జాయింట్ కలెక్టర్ కార్తీక్

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు మరింత విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ చెప్పారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలులో ధాన్యం సేకరణపై జేసీ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటుచేసిన 300ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటివరకు సుమారు 11వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు.

2 లో

ప్రతి ఫిర్యాదుని విచారించి న్యాయం చేస్తాం: ఎస్పీ

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు మొత్తం 75 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులనుఆదేశించిన యస్పిజిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో యస్పి మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుల్లో వేదాయపాలెం పరిధికి వ్యక్తికి వాట్స్ యాప్ ద్వారా పరిచయమైన జ్యోతిర్నాద్ అనే వ్యక్తి సాఫ్ట్వేర్ జాబ్ ఇప్పిస్తానని నమ్మించి 2,10,000నగదు తీసుకొని మోసం చేసాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు. వేదాయపాలెంకి చెందిన వ్యక్తిని అదే ప్రాంతానికి చెందిన వెంకటరావు అనే వ్యక్తి బీవీ నగర్ లో స్టీల్ కంపెనీ పెట్టుకొని, డీజల్ మోటార్స్ ఇప్పిస్తానని నమ్మించి 4,20,000 నగదు తీసుకొని మోటార్స్ ఇప్పించకుండా, నగదు ఇవ్వకుండా బెదిరిస్తున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు.

2లో

ప్రతి జిల్లాలో సాఫ్ట్ వేర్ కంపెనీ ఏర్పాటు చేయాలి

అసెంబ్లీ వేదికగా ప్రభుత్వానికి ఎమ్మెల్యే దగుమాటి సూచనలు

విశాలాంధ్ర - కావలి: పేదలు, నిరుద్యోగుల తరఫున మరోసారి గొంతు వినిపించిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అసెంబ్లీలో మరోసారి ప్రజల పక్షాన గళం వినిపించారు. స్వచ్ఛఆంధ్ర - 2047పై సోమవారం అసెంబ్లీలో జరిగిన చర్చలో ఎమ్మెల్యే మాట్లాడటమే కాకుండా ప్రభుత్వానికి కొన్ని సూచనలు కూడా చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర అనేది చంద్రబాబు నాయుడు కల అని, ఆయన ఆధ్వర్యంలో 2047 లోపే మన రాష్ట్రం వికసిత మరియు స్వర్ణాంధ్రప్రదేశ్ గా, దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా రూపుదిద్దుకోవడం ఖాయమని అన్నారు. ఆశతో ఉన్న వారికి అధికారం ఇస్తే జగన్మోహన్ రెడ్డి లాగా దోచుకుంటారని, అదే ఆశయంతో ఉన్నవారికి అధికారం అప్పగిస్తే చంద్రబాబు నాయుడు లాగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తారని వ్యాఖ్యానించారు. ఎదుటివాళ్లు వేసిన దారులలో నడవడం కాకుండా, కొత్తదారులు సృష్టించి ప్రజలను అటువైపు నడిపించడమే చంద్రబాబు నాయుడుకు ఉన్న గొప్ప నాయకత్వ లక్షణం అని కృష్ణారెడ్డి చెప్పారు.

జిల్లా పరిషత్‌లో హైస్కూల్ ప్లస్‌లు కొనసాగించాలి

ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: రాష్ట్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాలలు ప్రభుత్వ విద్యా వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. పేద గ్రామీణ ఆడపిల్లలకు అందుబాటులో జూనియర్ కళాశాల లేక చదువుకు దూరం కాకూడదు అన్న ఆలోచనతో జూనియర్ కళాశాల లేని మండలాలలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ అమలులో భాగంగా, 2023వ సంవత్సరంలో ఇంటర్మీడియట్ కోసం గ్రామీణ ఆడపిల్లల కోసం 292 హైస్కూల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించింది. వీటి వలనపేద, బడుగు, బలహీన గ్రామీణ ఆడపిల్లలు ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకోవడానికి ఈ రోజు అవకాశం ఏర్పడింది.

తరువాయి 2లో

జాప్యం లేకుండా ప్రజా సమస్యలు పరిష్కరించాలి: కలెక్టర్ ఆనంద్

ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

అర్జీదారులకు భోజన ఏర్పాట్లు: ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు వస్తున్న అర్జీదారులకు మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించడం పట్ల విశేష స్పందన లభిస్తోంది. అర్జీదారులకు మధ్యాహ్నం భోజనం అందించాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగా గతవారం నుంచి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. అన్న క్యాంటీలకు భోజనం అందించే సుభోజన వారు మంచి రుచికరమైన భోజనాన్ని అర్జీదార్లకుఅందించారు. దీంతో అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అర్జీలను అందజేసి బయటకు రాగానే మంచి భోజ నం అందించడంతో ప్రభుత్వ ఏర్పాట్ల పట్ల అర్జీదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ధాన్యం కొనుగోళ్లలో రైతుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి: జిల్లాలో ధాన్యం ధరలు రోజురోజుకి తగ్గిపోతున్నాయని, దీంతో రైతులు చాలా నష్టపోతున్నారని, వెంటనే రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని అఖిలపక్ష రైతు సంఘం నేతలు జిల్లా కలెక్టర్‌కు ఆనంద్‌కు వినతిపత్రం అందజేశారు. మిల్లర్లు పుట్టికి రూ.16500 మాత్రమే ఇస్తున్నారని, తేమశాతం పేరుతో 70కిలోల ధాన్యాన్ని తీసుకుంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. గత వారం రోజులుగా 20వేల రైతులు ఆరబోసుకుని వున్నారని, గోతాలులేనందున ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. మిల్లుకుతీసుకెళ్లేందుకు జీపిఎస్ ఉన్న ట్రాక్టర్లు దొరకడం లేదని, జీపిఎస్ ఏర్పాటుచేసుకుని అది యాక్టివేట్ కావడం లేదని చెప్పారు. ఇంకా ధాన్యం ధరలు తగ్గే అవకాశం వుంది. ప్రభుత్వం తరపున రైతుల సమస్యలు పరిష్కరించి రైతులకు మంచి ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌కు విన్నవించారు.

మాజీ సైనికుల భూములను కాపాడాలని వినతి జిల్లాలో మాజీ సైనికులకు ప్రభుత్వం కేటాయించిన భూములను కొంతమంది ఆక్రమించి మాజీ సైనికులను ఇబ్బందులు పెడుతున్నట్లు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు మహబూబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. చాలా ప్రాంతాల్లో మాజీ సైనికుల భూములను స్థానికులు ఆక్రమిస్తున్నారని, అధికారులు దగ్గరుండి మాజీ సైనికులకు భూములు అప్పగించాలని కోరారు. వెంకటాచలం మండలం చెముడుగుంట గ్రామం కుంకుమపుడి వద్ద దాదాపు 70 ఎకరాలు మాజీ సైనికులకు ప్రభుత్వం కేటాయించిందని, ఇందులో కొంత భూమి కబ్జాదారుల చేతుల్లో వుందన్నారు. ఆన్‌లైన్, అడంగళ్‌లో కూడా ఇంకా చాలామంది మాజీ సైనికుల పేర్లు నమోదు చేయలేదని, వెంటనే మాజీ సైనికుల భూములకు రక్షణ కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 303 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 150, మున్సిపల్‌శాఖకు సంబంధించి 23, సర్వేకు 20, పంచాయతీరాజ్‌శాఖకు 30 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా ధ్రువీకరణ పత్రం అందుకున్న బీద రవిచంద్ర

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ్యుల కోటాలో శాసన మండలి సభ్యులుగా నామినేషన్ దాఖలు చేసిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఏకగ్రీవం అయినట్లు ధృవీకరిస్తూ శాసన మండలి ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి వనితా రాణి అసెంబ్లీ నందు డిక్లరేషన్ ఫాంనుబీదకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్ కి,రాష్ట్ర ప్రభుత్వ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియ జేశారు. బీదతో పాటు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్సీ దువ్వారపు రామా రావు ఉమ్మడి నెల్లూరు జిల్లా శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్, నెలవల విజయశ్రీలు ఉన్నారు.

ఈవోపై చర్యలకు డిమాండ్

విశాలాంధ్ర - బిట్రగుంట: బోగోలు మండలంలోసుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీబిలకూటక్షేత్ర ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి కార్యనిర్వహణాధికారిగా పనిచేస్తున్న అరవరాధాకృష్ణ చర్యలతో భక్తుల మనోభావాలు దెబ్బతినడంతో పాటు ఆయన ఒంటెద్దుపోకడలతో స్థానికకొండ బిట్రగుంట, పాతబిట్రగుంట ప్రజలు విసిగిపోయారని వెంటనే అతనిపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని సోమవారం హుండీ లెక్కింపునకు వచ్చిన దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ జనార్దన్ రెడ్డిక గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. గతంలో ఇతని నిర్లక్ష్య ధోరణితో స్వామివారి రథం ప్రమాదానికి కారణమయ్యాదని, గత అనుభవాలను సైతం పరిగణలోనికి తీసుకోకుండా కనీసం ముందస్తు (ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ట్రైలర్‌న్) జాగ్రత్తలు పాటించకుండా ఈ బ్రహ్మోత్సవాలలో రథం ఆగిపోవడానికి కారణమయ్యాడని ఆరోపించారు. అతనికి బదులుగా ఆయన సోదరుడు షాడోలా వ్యవహరిస్తూ ఇఒ అండతో కొండపై అనేక అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఫిర్యాదుపై విచారించి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఏసీ తెలిపారు.

18న విద్యుత్ డిఈ కార్యాలయం వద్ద నిరసన

విశాలాంధ్ర - కందుకూరు: రూరల్ ఈనెల 18వ తేదీ మంగళవారం కందుకూరు పట్టణంలోని విద్యుత్ డిఈ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఏఐటీయూసీ అనుబంధ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. స్థానిక కోటారెడ్డి భవనంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు తీసుకువచ్చి మాకు ఉపాధి లేకుండాచేస్తుందని వారు తెలిపారు. రీడర్స్ గా ఇంతకాలం సేవ చేసిన మాకు సంబంధిత విద్యుత్ కార్యాలయంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని లేనియెడల మా పోరాటం ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. మా సమస్యల పై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాము పలుమార్లు మా న్యాయమైన కోరికను తీర్చటంలో ప్రభుత్వం వెనకంజ వేయటం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. ఏప్రిల్ 1.వ తేదీన విజయవాడలో సమ్మెబాట పడుతున్నామని అప్పటివరకు విడతల వారీగా మా ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేము కోరిన న్యాయమైన డిమాండ్లను పునరాలోచించి పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనందమోహన్, ఏఐటీయూసీ అనుబంధ ఏపీ విద్యుత్ మీటర్స్ రీడర్స్ యూనియన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాల్యాద్రి, కందుకూరు పట్టణ కోశాధికారి జే రాము, రీడర్స్ యూనియన్ సభ్యులు ఏ.నరేష్, సురేష్‌లు పాల్గొన్నారు.

విదేశీ పెట్టుబడులపై భారత్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తెలియజేయాలి

అందులో భాగంగా మేక్ ఇన్ ఇండియా, స్టార్ట్-అప్ ఇండియా, పీఎం గతిశక్తి, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ ప్రోగ్రామ్, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం, ఈజ్ ఆఫ్ దూ యింగ్ బిజినెస్‌ని ప్రోత్సహించడం, నేషనల్ సింగిల్ విండో సిస్టమ్, ఇండియా ఇండ స్ట్రియ ల్ ల్యాండ్ బ్యాంక్, ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూ ప్, ఎఫ్‌డీఐ విధానం సరళీకరణ వంటివి దేశం లోకి పెట్టుబడుల ప్రవాహాన్ని పెంచడా నికి ఉపకరిస్తాయన్నారు. ప్రభుత్వం పెట్టుబడి దారుల-స్నేహపూర్వక విధానాన్ని అమలు చేస్తోందని, కొన్ని ముఖ్యమైన రంగాలు మినహా చాలా రంగాల్లో 100% విదేశీ పెట్టుబడులను ఆహ్వానించామన్నారు. దేశంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఎఫ్‌డీఐల పరిమితులను పెంచడం, నియంత్రణ అడ్డంకులను తొలగించ డం, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, వ్యాపార వాతావరణాన్ని మెరుగుపర చడం వంటి చర్యలు తీసుకున్నామన్నారు. కేంద్ర బడ్జెట్-2025లో బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల పరిమితిని74% నుండి 100%కి పెంచామన్నారు. మూలధన వ్య యం, బలమైన దేశీయ డిమాండ్ దేశం యొక్క పెట్టుబడి ఆకర్షణను గణనీయంగా పెంచుతా యన్నారు. మౌలిక సదుపాయాలపై చేసే వ్యయం. వ్యాపార ఖర్చులను తగ్గించి, ఉత్పా దకతను మెరుగు పరుస్తుందన్నారు. అందుకే కేంద్ర బడ్జెట్ 2025 ప్రకారం మొత్తం మూల ధన వ్యయం 2024-25లో రూ.10.18 లక్ష ల కోట్లు కాగా, ఇది 2023-24లో రూ.9.49 లక్షల కోట్లుగా ఉందన్నారు. పన్నుల చర్యలతో సహా దేశీయ డిమాండ్‌ను పెంచడానికి, తద్వారా దేశీయ వినియోగం, పొదుపులు పెట్టుబడులను పెంచడానికి మరిన్ని కార్యక్ర మాలు చేపట్టబడ్డాయని వివరించారు.

మానిటరింగ్ కమిటీ సమావేశం

విశాలాంధ్ర - నెల్లూరు (కలెక్టరేట్): జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ సమావేశం మంగళవారం ఉదయం 10గంటలకు తిక్కన ప్రాంగణంలో జరుగుతుందని ఎస్సీ సంక్షేమ, సాధికార శోభారాణి తెలిపారు సోమవారం కలెక్టరేట్లో మాట్లాడుతూ ఈ సమావేశంలో పలు అంశాలను చర్చిస్తారని కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

ప్రతి ఫిర్యాదుని విచారించి న్యాయం చేస్తాం: ఎస్పీ

వేదాయపాలెంకి చెందిన వ్యక్తిని, తమిళనాడుకు చెందిన లక్ష్మీనారాయణ, రావిసెల్వం అనే ఇద్దరు వ్యక్తులు తమిళనాడులోని ఓ ప్రముఖ యూనివర్సిటీలో పీజీ మెడికల్ సీట్ ఇప్పిస్తానని నమ్మించి 20 లక్షలు నగదు తీసుకొని సీటు ఇప్పించకుండా మోసం చేసారని, విచారించి న్యాయం చేయాలని కోరారు. బుచ్చికి చెందిన వ్యక్తిని విజయవాడకు చెందిన రామకృష్ణ, దివ్య, జగిత్యాలకు చెందిన శ్రీనివాస్, రిజ్వాన, అను వారు అబుదబీలో వర్కింగ్ వీసా ఇప్పిస్తానని, నెలకు 80 వేలు జీతం వస్తుందని నమ్మించి 2,70,000 నగదు తీసుకొని, జిటింగ్ వీసా ఇప్పించారని, తెలియక అక్కడికి వెళ్ళి ఇరుక్కు పోయనని, విచారించి, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ శాఖలోని కార్యాలయాలలో కాంట్రాక్ట్ బేసిస్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని అనంతసాగరం పరిధికి చెందిన ఇద్దరు వ్యక్తులను అదే ప్రాంతానికి చెందిన ఎస్ట్.భాజా మొహిద్దీన్ అనే వ్యక్తి నమ్మించి ఒకరి వద్ద 2,40,000 మరొకరి వద్ద 3,22,000 నగదు తీసుకొనిమోసం చేసారని, విచారించి న్యాయం చేయాలని కోరారు.కలువాయికి చెందిన వ్యక్తి, తన భార్య 5 నెలల నుంచి కనిపించడంలేదని, హత్య చేసారేమో అని భయంగా ఉందని, ఆచూకీ కనుగొని అప్పగించాలని కోరారు.నెల్లూరు రూరల్ కి చెందిన వృద్ధురాలిని చిన్న కొడుకు, కోడలు బాగోగులు చూసుకోవడం లేదని, ఇంటి నుండి వెళ్ళిపోవాలని బెదిరిస్తున్నారని, టీపీ గూడూరుకి చెందిన వృద్ధుని తన కొడుకు కోడలు తన పేరు మీద ఉన్న ఆస్థి రాసివ్వాలని వేధిస్తున్నారని, నా వస్తువుల పగలగొట్టి, బట్టలు తగలబెట్టారని, విచారించి న్యాయం చేయాలని కోరారు.అల్లూరుకి చెందిన వ్యక్తిని పక్కింటిలో ఉన్న సుమంత్ అతని తండ్రి పాత కక్షలను మనసులో పెట్టుకొని చిన్న వివాదం విషయంలో కొట్టి గాయపరచారని, ముద్దాయిలపై చర్యలు తీసుకోవాలని కోరారు.కోవూరుకి చెందిన మహిళను తన భర్త చనిపోగా, అత్తమామలు, ఆడపడుచు ఇంటి నుండి గెంటి వేసి, కనీసం డెత్, ఫ్యామిలీ సర్టిఫికేట్ కూడా ఇవ్వలేదని, అదేవిధంగా నవాబ్ పేట పరిధికి చెందిన మహిళను భర్త, అత్తమామలు వేధిస్తూ, కనీసం పిల్లల బాగోగులు చూసుకోవడం లేదని, కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామనిఎస్పీ జి.కృష్ణ కాంత్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో టౌన్ డిఎస్పి సింధు ప్రియ, కావలి డిఎస్పి శ్రీధర్, రూరల్ డిఎస్పి గట్టమనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్‌లో హైస్కూల్ ప్లస్‌లు కొనసాగించాలి

దీనితోపాటు సర్వీస్ రూల్స్ సమస్య కారణంగా జిల్లా పరిషత్ హై స్కూల్ టీచర్లకు తమ సర్వీస్‌లో ఒక్క ప్రమోషన్ కూడా లభించక ఎంతో వేదన చెందుతుండే క్రమంలో వారిలో అర్హత కలిగిన వారికి పీజీటీ లుగా ప్రమోషన్‌లు కలిగే చక్కటి అవకాశం ఏర్పడింది ఆ తరువాత సంవత్సరం 2024లో మరో 210 కో ఎడ్యుకేషన్ పాఠశాలను హై స్కూల్ ప్లస్‌గా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే గత సంవత్సరం ప్రభుత్వం మారాక ఇందులో విద్యార్థులు చేరినప్పటికీ స్టాఫ్ నియామకాలు చేపట్టలేదు. తద్వారా చాలా మంది పిల్లలు డ్రాప్ అయ్యారు. అయితే, ఇప్పుడు పిల్లలు తక్కువగా ఉన్నారని ఉన్న మొత్తం 502 హైస్కూల్ ప్లస్ పాఠశాలలనే రద్దు చేస్తామని చెప్తున్నారు. ఇది పేద విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. అలానే దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల ప్రమోషన్ లపై వారి కెరీర్ మీద తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో హైస్కూల్ పాఠశాలలుగా అయినా లేదావాటిని జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలలుగా అయిన పేరు మార్చి వీటిని మాత్రం ఇలానే కొనసాగించడంతో పాటు మిగిలిన 210 హై స్కూల్ ప్లస్ లలో కూడా పీజీటీ ల నియామకం జరిపి , పేద, బడుగు, బలహీన గ్రామీణ విద్యార్థులకు ఇంటర్ విద్యను చేరువ చేయాలని ఎమ్మెల్సీ శాసనమండలి సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు.

గ్రామ పంచాయతీ కార్యాలయము, కరేడు, ఉలవపాడు మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం:08/2025 తేదీ: 17-03-2025

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలములోని కరేడు గ్రామ పంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు ఈ దిగువ తెలిపిన సామానులు సప్లై చేయుట మరియు కాంట్రాక్టు సిబ్బందికి సంబంధించి సీలు వేసిన టెండర్లు తేది : 21-03-2025 మధ్యాహ్నం 2-00 గం//లకు పంచాయతీ కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 3.00 గం//లకు గ్రామ పంచాయతీ సర్పంచ్ గారి సమక్షములో టెండర్లు తెరవబడును. ఆసక్తి గలవారు ఈ క్రింది వివరముల ప్రకారము టెండరు ధరావత్తు చెల్లించి రశీదును టెండరు షెడ్యూల్‌కి జతపరచవలెను. ధరావత్తు చెల్లించని మరియు సకాలములో రాని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	వివరము	సంఖ్య	ధరవత్తు
1.	కాంట్రాక్టు పద్ధతిపై స్వీపరుగా పనిచేయుటకు	20	రూ.100/-
2.	కాంట్రాక్టు పద్ధతిపై శానిటరీ మేస్త్రీగా పనిచేయుటకు	1	రూ.100/-
3.	కాంట్రాక్టు పద్ధతిపై pws scheme Turncock గా పనిచేయుటకు	1	రూ.100/-
4.	కాంట్రాక్టు పద్ధతిపై ఎలక్ట్రీషియన్‌గా పనిచేయుటకు	2	రూ.100/-
5.	కాంట్రాక్టు పద్ధతిపై ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేయుటకు	1	రూ.100/-
6.	కాంట్రాక్టు పద్ధతిపై ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేయుటకు	1	రూ.100/-
7.	కరేడు గ్రామ పంచాయతీనకు అవసరమైన పి.హెచ్. సామానులు మరియు బ్లీచింగ్ మరియు సున్నము సప్లై చేయుట	-	రూ.2000/-
8.	కరేడు గ్రామ పంచాయతీనకు అవసరమైన పి.డబ్ల్యు.యస్ సామానులు సప్లై చేయుట	-	రూ.2000/-
9.	కరేడు గ్రామ పంచాయతీనకు అవసరమైన కరెంటు సామానులు సప్లై చేయుట	-	రూ.2000/-
10.	కరేడు గ్రామ పంచాయతీనకు పి.హెచ్ సిబ్బంది మరియు ఇతర సిబ్బందికి దుస్తులు, కొబ్బరినూనె, సబ్బులు పాదరక్షలు వగైరాలు సప్లై చేయుట	-	రూ.2000/-

షరతులు: 1. టెండరు దారులు జి.యస్.టి., పాన్ కార్డు, బ్యాంక్ అకౌంటు నంబరు కలిగిన వారు మాత్రమే టెండర్లలో పాల్గొనవలెను. 2. టెండరు దారులు ప్రతి వస్తువుకు బహిరంగ మార్కెట్ ధరలకు అనుగుణంగా మాత్రమే టెండరు వేయవలెను. 3. గ్రామ పంచాయతీకి ప్రధానముగా కావలసిన పి.హెచ్. సామానులు సున్నం, బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్ మరియు సోడియం హైపోక్లోరైడ్ మొ//న వాటికి ఎక్కువ ధరలు కోడ్ చేసి మిగిలిన వాటికి తక్కువ ధరలు కోడ్ చేసి టెండరు పొందుటకు టెండరు దారు ప్రయత్నించుటకు పంచాయతీ అంగీకరించబడదు. 4. సరఫరా చేయబడు ప్రతి వస్తువు సరియైన క్వాలిటీ మరియు క్వాంటిటి కలిగి యుండవలెను. 5. రవాణా ఖర్చులు టెండరుదారులే భరించవలెను. 6. సప్లై ఆర్డరు మరియు అగ్రిమెంటుకు అనుగుణంగా టెండరుదారులు వస్తువులను సరఫరా చేయవలసి ఉంటుంది. 7. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి పేమెంట్ చెయ్యబడును. 8. టెండరును ఆమోదించుట లేదా తిరస్కరించే అధికారం గ్రామ పంచాయతీకి కలదు. 9. అనివార్య కారణముల వలన టెండరు తేదిన రద్దుపరచే అధికారము పంచాయతీ కార్యదర్శి గారికి కలదు.

పంచాయతీ కార్యదర్శి, కరేడు గ్రామ పంచాయతీ,
ఉలవపాడు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

కబ్జాకు గురైన మాజీ సైనికుల పొలాలను తిరిగి ఇప్పించాలి

విశాలాంధ్ర - నెల్లూరు (కలెక్టరేట్): ప్రభుత్వం మాజీ సైనికులకు కేటాయించిన పొలం స్థలాలను కొంత ఆయా ప్రాంతాలలో స్థానికులు కబ్జా చేసి మాజీ సైనికుల, వాళ్ళ కుటుంబ సభ్యులను రానివ్వ కుండా ఇబ్బంది పెడుతూ అడ్డుకుంటున్నారని వారి చెర నుంచి కాపాడాలని వారి పొలాలు ప్రభుత్వమే దగ్గరుండి సైనికులకు అందచేయాలని కోరుతు న్నాం. వెంకటాచలం మండలం చెముడు గుంట గ్రామం కుంకుమపుడిలో సర్వేనెంబర్., 30.31.35.36.48.లో దాదాపు 70ఎకరాలు మాజీ సైనికులకు ప్రభుత్వం కేటాయించి ఉన్నారు. అందులో కొంత పొలం కబ్జాదారుల చేతులలో ఉన్నది దాన్ని ప్రభుత్వమే దగ్గరుండి వారికి కేటాయించాలని కోరుతున్నాము. ఇంకా వెంకటాచలం మండలం దగదర్తి మండలం కావలి డివిజన్ జిల్లాలో పలు మండలాల్లో మాజీ సైనికులకు పొలాలు కేటాయించి ఉన్నారు కొంతమేరకు కబ్జాల చెరలో ఉన్నాయి మాజీ సైనికులకు ప్రభుత్వమే చొరవ తీసుకొని దేశం కోసం పోరాడిన సైనికులకు దగ్గరుండి పొలాలను అందచేయాలని వారి సంక్షేమం కోసం పాటుపడాలని వేడుకుంటు న్నామన్నారు. అప్పటి నెల్లూరు మండలం తహసిల్దార్ ప్రొసీడింగ్స్ ఇచ్చి ఉన్నారు.గతంలో పట్టాలు ఇచ్చి శిస్తులు చెల్లించిన వారికి రికార్డులు ఇమ్లిమెంటేషన్ కాలేదు అని మాజీ సైనికులు వాళ్ళని సంవత్సరాలుగా,, ఆన్లైన్లో అడంగల్ నందు పేర్లు నమోదు చేయలేదు. సదరు విషయాలు పరిశీలించి అధికారులకు ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరారు.

గ్రీవెన్స్ డేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: తహసీల్దార్

విశాలాంధ్ర - మనుబోలు: కార్యాల యంలో ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ డే ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాహసిల్దార్ సిహెచ్. సుబ్బయ్య తెలిపారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడు తూ ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్ళకుండా సమస్యలపై ఇక్కడే అర్జీలు ఇస్తే ఆన్లైన్ చేసి రసీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత సమయంలోపు ఆ సమస్య పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు .కనుక మండల ప్రజానీకం ఈ అవకాశాన్ని ప్రతివారం చదివినోగం చేసుకోవాలని కోరారు. మండల వ్యాప్తంగా పలు సమస్యలపై అర్జీలను స్వీకరించారు.

144సెక్షన్ నడుమ పది పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - మనుబోలు: 10వ తరగతి పరీక్షలు 144 సెక్షన్ నడుమ సోమవారం ప్రా రంభమయ్యాయి. మను బోలు బాలుర బాలికల హైస్కూల్లో 10పరీక్షలు 144 సెక్షన్ నడుమ ప్రారంభమయ్యాయని ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతతో పాటు మంచినీటి వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తీసుకుని వచ్చే విధంగా పరీక్షలు రాయాలని కోరారు. పరీక్ష కావడంతో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పరీక్షా కేంద్రానికి గంట ముందే చేరుకున్నారు.ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. మండల వ్యాప్తంగా 160 మంది విద్యార్థులు పరీక్ష లు రాస్తున్నారని తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు 124 మంది అని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు ట్యూషన్ సెంటర్స్ ఉపాధ్యాయులు విద్యార్థుల తో కోలాహలంగా మారింది.

చిరు వ్యాపారులకు హక్కులు కల్పించండి

విశాలాంధ్ర - నెల్లూరు (కలెక్టరేట్): జీవనోపాధి రక్షణ, వీధి విక్రయాల నియంత్రణ చట్టం 2014 పటిష్టంగా అమలుపరచుట, హక్కుల పరిరక్షణ, మౌలిక సదుపాయముల కల్పన గురించి పట్టణ ఆర్థిక వ్యవస్థలో భాగమైన ఎందరో వీధి వ్యాపారులు చిరువ్యాపారులు గుర్తింపునకు నోచుకోక జీవనోపాధి కొరకు ఎందరో మహిళలు వృద్ధులు వీధి వ్యాపారస్తులుగా మారి ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు పట్టణ ఆర్థిక వ్యవస్థలో అంతర్భాగమైన చిరు వ్యాపారస్తులు, వీధి వ్యాపారస్తుల కొరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం సక్రమంగా అమలు కావడం లేదు పటిష్టంగా అమలుపరిచి రోడ్డు వ్యాపారస్తులకు, చిరు వ్యాపారస్తులకు ఉన్నటువంటి హక్కులను పరిరక్షించి మౌలిక సదుపాయాలు, రక్షణ కల్పించాల్సిందిగా కోరుచు వీధి వ్యాపారస్తులుగా ఉన్నటువంటి చిన్న పిల్లలను గుర్తించి వారి ఉన్నతికి తోడ్పడవలసిందిగా కోరారు. స్వయం సహాయక సంఘాలు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థల ద్వారా అవసరమైన సహాయం అందించి ప్రభుత్వ పథకాలను రోడ్డు వ్యాపారస్తులు కొరకు పటిష్టంగా అమలు పరచగలరని సిటీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు.

తెల్లరాయి లారీలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

విశాలాంధ్ర - వరికుంటపాడు: ప్రభుత్వ నిషేధం ఉన్నప్పటికీ యథే చ్ఛగా తెల్లరాయి తరలింపు కొనసా గుతున్నది. దుత్తలూరు వద్ద రెండు తెల్ల రాయి లారీలను అదుపులోకి తీసుకొని విచారిస్తున్న పోలీసులు. సినీ ఫక్కీలో తెల్లరాయి లోడింగ్. పోలీసులకు తప్పని బెదిరింపులు. కేసు మాఫీకి ఆక్రమార్కుల విశ్వప్రయత్నం.

ఎమ్మెల్సీగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనగరకార్యాలయంలో వైసీపీ సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డితూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగాఅఖండ విజయం సాధించి రెండేళ్ళ పూర్తయిన సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు,మిత్రులు అభిమానులు, కేక్కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు బాణసంచ పేల్చిసంబరాలు జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాకతో కార్యాలయం వైసీపీ నగర కిక్కిరిసింది. కార్యకర్తల సందడితో పరిసర ప్రాంతాలన్ని కోలాహలంగా మారాయి.పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి.. అంచలంచెలుగా ఎదిగి విద్యాసంస్థలు స్థాపించి.నేడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అద్భుతమైన సేవలందిస్తున్నారని వారు తెలిపారు.ఎమ్మెల్సీగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కి గెలుపుఒక చరిత్ర అని పేర్కొన్నారు.నెల్లూరు రెడ్ క్రాస్ చైర్మన్ గా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సేవలందిస్తూ.. నెల్లూరు రెడ్ క్రాస్ కు దేశ స్థాయిలో గుర్తింపుతీసుకువచ్చారని తెలిపారు. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఏ రంగంలో అడుగుపెట్టిన.ఆ రంగానికి వన్నె తెచ్చే విధంగా ఆయన సేవలందిస్తున్నారని కొనియడారు. చంద్రశేఖర్ రెడ్డి సేవలను మెచ్చివైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. సిటీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచిఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిప్రజల పట్ల ఆయన చూపుతున్న ఆదరణకు ప్రజల్లో ఎనలేని అభిమానం సంపాదించుకున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి సారథ్యంలో వైసీపీ బలోపేతం దిశగా తామంతా పనిచేసిమళ్లీ రాష్ట్రములో వైసీపీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

ఫోర్ పిల్లర్స్ ఫిలిం హౌస్ సినీ ఆడిషన్స్

విశాలాంధ్ర - నెల్లూరుటౌన్: నెల్లూరు నగరం లో సినీ ఆడిషన్స్ నిర్వహిస్తున్నట్లు నిర్మాత రాధాకృష్ణ గౌడ్ తెలిపారు. స్థానిక కేవీఆర్ పెట్రోల్ బంక్ సమీపంలో చెన్నై హాస్పిటల్స్ ఇంఫార్మేసన్ సెంటర్ ఆవరణలో ఫోర్ పిల్లర్స్ ఫిలిం హౌస్. నిర్మాణ సంస్థ ప్రొడక్షన్ నిర్వాహకులు సోమవారం విలేకరు ల సమావేశం నిర్వహించారు. చిత్ర నిర్మాత ముక్కు రాధా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ తమ బ్యానర్పై నెల్లూరు పరిసర ప్రాంతాల్లో సినిమా షూటింగ్ జరుప తలపెట్టామని తెలిపారు. అందులో భాగంగా జిల్లా వాసులకు తమ సినిమాలో నటి నటులుగా వివిధ పాత్రలలో అనుభవం గల కళాకారులను ఎంపిక చేసి వారికి అవకాశం కల్పిస్తామన్నారు. వారందరు ముందు ముందు సినీ పరిశ్ర మలో ఎదిగేందుకు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. 17,18, తేదీలలో జరుగుతున్న ఆడిష న్లో పాల్గొని తమ టాలెంటును నిరూపించుకోవాలని కోరారు. సమావేశంలో చిత్ర దర్శకుడు ప్రవీణ్ బండ చిత్ర డీఓపి వెంకీ దొమ్మరాజు చిత్ర కో డైరెక్టర్ శ్రీనివాస్ రాయి, కో ప్రొడ్యూసర్, నవీన్ ఇతర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రాణాలైనా అర్పిస్తాం.. భూములు మాత్రం ఇచ్చేది లేదు

- ఆనెమడుగు వాసుల ఆందోళన

విశాలాంధ్ర - కావలి: తమ ప్రాణాలైనా అర్పిస్తామని భూములు మాత్రం ఇచ్చేది లేదని కావలి మండలం ఆనెమడుగు గ్రామ ప్రజానీకం ఆందోళన చేశారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కావలి ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. తమ భూములను పారిశ్రామిక అభివృద్ధి నిమిత్తం కేటాయించి తమను నిరాశ్రయుల్ని చేయడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ప్రకటనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 25 నుంచి ఆమరణ దీక్షలు చేసేందుకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ప్రాణాలైనా అర్పిస్తా%శీ% భూములు మాత్రం ఇచ్చేది లేదు ఆనెమడుగు వాసుల ఆందోళన తమ ప్రాణాలైనా అర్పిస్తామని భూములు మాత్రం ఇచ్చేది లేదని కావలి మండలం ఆనెమడుగు గ్రామ ప్రజానీకం ఆందోళన చేశారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కావలి ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. తమ భూములను పారిశ్రామిక అభివృద్ధి నిమిత్తం కేటాయించి తమను నిరాశ్రయుల్ని చేయడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ప్రకటనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 25 నుంచి ఆమరణ దీక్షలు చేసేందుకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, మంగళ పుల్లయ్య తదితరులు నేతృత్వం వహించారు. ప్రభుత్వం ఎలాంటి సమాచారం లేకుండా, గ్రామసభలు నిర్వహించకుండా కాకినాడ ఇండస్ట్రీకి తమ భూములు ఇచ్చారని ఆర్డీఓ కార్యాలయం ఆవరణంలో సుమారు 100మందికి పైగా రైతులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఏడాదికి మూడు పంటలు పండే తమ వ్యవసాయ భూములను ప్రభుత్వానికి ఇచ్చే ప్రసక్తే లేదంటూ వారు ఆర్డీఓ వంశీకృష్ణ ను కలిసి వినతి పత్రం అందజేశారు. తమ భూములను బలవంతంగా లాక్కోవాలని చూస్తే ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణ త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని రైతులు తెలిపారు. పార్టీలకు అతీతంగా రైతులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయండి

విశాలాంధ్ర - నెల్లూరు (కలెక్టరేట్): కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వడంపై జిల్లా కలెక్టర్ చెప్పిన కింద స్థాయి అధికారులు ఇవ్వడం లేదని ప్రభుత్వమే కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వమని3 చెప్పిన అధికారులు ఇవ్వడం లేదని జిల్లా కౌలు రైతు సంఘం జిల్లా కలెక్టర్ వినతిపత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కౌలు రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వమని ప్రభుత్వం చెబుతున్న కౌలు రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదన్నారు రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్రా ల్లో కూడా వారికి అమ్మేందుకు సరైన సమాధానం చెప్పడం లేదన్నారు దలార్లు మిల్లర్లు కలిసి రైతులను కూడా దోపిడీ చేస్తున్నారన్నారు ఒక ఎకరాకు 40,000 పెట్టుబడి పెడుతున్నారు ఒక ఎకరాకు రెండున్నర పుట్టి కన్నా ఎక్కువ అవ్వడం లేదు. ప్రభుత్వం ధాన్యాన్ని స్వయంగా కొనుగోలు చేసి మమ్మల్ని ఆదుకోవాలని వారు కోరారు యజమాని సంతకం తో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు ఈకే వయసు సంబంధం లేకుండా వీఆర్వో సర్టిఫికెట్ తో దాన్యం కనుగొనుగోలు చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో నెల్లూరు రమణయ్య ఎస్కే షాన్వాస్ వెంకటేశ్వర్లు పదాల సీనయ్య దర్గా బాబు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ వేస్ట్పై అవగాహన కల్పించండి

విశాలాంధ్ర - నెల్లూరు (కలెక్టరేట్): ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్య సేవలు అందింజు వారికి బయో మెడికల్ వేస్ట్ పట్ల అవగాహన కలిగించుచూ, బయో మెడికల్ వేస్ట్ సేకరించడం, మీరు వాడు సూదులు, ఇంజెక్షన్ వైయిల్స్, ఇంజక్షన్ అంపిల్స్, ఐ.వి. సెట్స్, ఐ.వి. కాన్యులాస్, చీము, రక్తముతో కూడిన డ్రెస్సింగ్ వేస్టును వీరి వద్ద నుంచి సేకరించువారు లేనందువలన వీరు వారికి తోచిన విధముగా వాటిని డిస్పోజ్ చేస్తున్నారు. అలా చేయడము వలన మానవాళికి హాని జరుగు అవకాశములు ఉన్నవి. కనుక కలెక్టరు అను స్వచ్ఛంద సంస్థకి అనుమతి ఇచ్చినచో బయో మెడికల్ వేస్ట్ కాలుష్య నియంత్రణ వారి సూచనల మేర జిల్లా వైద్య అధికారుల పర్యవేక్షణలో మేము బయో మెడికల్ వేస్ట్ సేకరించి తగు జాగ్రత్తలతో వాటిని డిస్పోజ్ చేయగలవారు.

నిరుద్యోగ భృతి అందించాలి

- బడ్జెట్‌లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించక పోవడం సరికాదు
- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి జి విజయ్, షేక్ మున్న

విశాలాంధ్ర - నెల్లూరు(కలెక్టరేట్): నిరుద్యోగ యువతకు బాకాయిపడ్డ 33000భృతి చెల్లించాలని, ఏఐవైఎఫ్ ఆద్వర్యంలో ఉద్యో గాలు లేవు - నిరుద్యోగ భృతి కుడా లేదు అంటూ ఈరోజు నెల్లూరు. జిల్లా. గ్రీవెన్స్ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మున్న మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 11నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నిరుద్యోగ భృతి ఇవ్వక పోవడం, ఎన్నికల హామీలను అమలు చేయడంలో కుటమి ప్రభుత్వం విఫలం చెందిందని బాబు మెగాడీఎస్సీ ఎక్కడ అని వారి ప్రశ్నించారు. నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వము బాకాయి పడ్డ 33000 నిరుద్యోగ భృతి చెల్లించాలని , బడ్జెట్ లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించక పోవడాన్ని వారు దుయ్యబట్టారు. యువగళం పాదయాత్ర సమయంలో ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని మెగా డీఎస్సీ మీద తొలి సంతకం చేస్తామని వచ్చిన 11 నెలల్లో నిరుద్యోగ భృతి ఇవ్వడంతో పాటుగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పనే దేయంగా 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి నిరుద్యోగుల ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చినటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కూటమి పెద్దలు నేడు నిరుద్యోగులకు ఇచ్చినటువంటి మాటను మరచారని 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగినటువంటి చంద్రబాబు నాయుడు తన మేనిఫెస్టోలో చెప్పినటువంటి ప్రచురించినటువంటి మాటలను నేడు మరచి పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో నిరుద్యోగ భృతి కి నిధులు కేటాయిం చాలని లేనియెడల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇల్లును ముట్టడి స్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు షేక్ గౌస్ బాషా సర్దార్ ఆన్సర్ బాబయ్య ముత్యాలు వెంకటేశులు అశోక్ షబ్బీర్ రియాజ్ ఖాదర్ నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

ఆదాయాన్ని పెంచి ముస్లిం సమాజాభివృద్ధికి తోడ్పడుతాం

- షేక్ అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: నెల్లూరు నగరంలోని కలెక్టర్ ఆఫీస్ వద్ద గల బార్కాస్ మసీద్ నందు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.రాష్ట్ర వ్యాప్తంగా అన్నిమసీదులకుస్వయంపరిపాలన కోసం కొన్ని షాపులు ఉంటాయని, ఆ షాపులను తక్కువ అద్దెకు ఇవ్వటం సమాజానికి తోడ్పడినట్టు కాదని అన్నారు. మార్కెట్ రేటు కు సమానంగా అద్దెకుఇచ్చి తద్వారా వచ్చిన ఆదాయాన్ని ముస్లింసమాజ అభివృద్ధికి ఉపయోగించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మసీదులకు రెంట్ రివిజన్ చేయబోతున్నామని, మార్కెట్ ధరలకు సమానంగా అద్దెలను రివైజ్ చేయబోతున్నామని తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అక్రమనకు గురికాని 30 వేల ఎకరాలకు లీజు ఆక్షన్ ను పబ్లిష్ చేయబోతున్నామని, పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకున్న వాళ్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గతంలో వక్ఫ్ ఆస్తిని పరిశ్రమకు ఇవ్వబోతే అడ్డుకున్నారని ఏడు సంవత్సరాలు పూర్తవుతున్న అది అలాగే ఖాళీగా ఉందని ఎటువంటి ఆదాయం రాకుండా మారిందని అన్నారు. ఈసారి అలాంటి అవకాశాలు ఇవ్వబోమని ప్రతి అంగుళం భూమిని ఉపయోగంలోకి తీసుకొస్తామని కుల మతాలకతీతంగా లీజులకు అందజేస్తామని తెలిపారు. తద్వారా వచ్చిన ఆదాయాన్ని ముస్లిం సమాజ అభివృద్ధికి ఉపయోగిస్తామని ముస్లిం బిడ్డల చదువులకు వితంతువులకు వారి అభివృద్ధికి ఉపయోగిస్తామని తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు భారీగా పెరిగిన ఆదాయం

విశాలాంధ్ర - బిట్రగుంట: కొండ బిట్రగుంటలో నిర్వహించిన శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు గత సంవత్సరం కంటే ఈ ఏడాధి ఐదు లక్షల 74వేల రూపా యలు అదనపు రాబడి లభించిందని కార్య నిర్వహణ అధికారి అరవ రాధాకృష్ణ తెలి పాడు. ఈ నెల తొమ్మిది నుండి 15 వరకు నిర్వహించిన బ్రహ్మోత్సవాల తాలూకు హుం డీ లెక్కింపు సోమవారం ఈఓ రాధాకృష్ణ ఆధ్వ ర్యంలో గండవరం గ్రూపు కార్యనిర్వహణాది .కారి ఉమాబాయి పర్యవేక్షణలో చేపట్టగా 221 4579 రూపాయలు రాబడివచ్చిందని, గత సంవత్సరం బ్రహ్మోత్సవాలకు 16లక్షల 39 వేల రూపాయలు మాత్రమే వచ్చింద న్నారు. పైకార్యక్రమంలో కావలి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మేనేజర్ లక్ష్మీనారాయణ వారి సిబ్బంది, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను తినాలి

విశాలాంధ్ర - ముత్తుకూరు: రసాయనిక ఎరువులుతో పండించిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల ప్రతి వ్యక్తి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, సేంద్రియ ఎరువులతో తయారుచేసిన వ్యవసాయ ఉత్పత్తులను మాత్రమే ఆహారంగా తీసుకోవడం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందని ఆత్మ పిడి శివన్నారాయణ, మద్రాస్ ఫర్టిలైజర్స్ కంపెనీ రీజినల్ మేనేజర్ ఆదినారాయణ స్వామిలు తెలిపారు. సోమవారం మండలంలోని తాళ్లపూడి పంచాయతీ కార్యాలయం నందు జరిగిన సేంద్రియ ఎరువుల తో పండించిన పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజాన్ని అందివ్వాలి, కలుషితం లేని రసాయనిక ఎరువులు ద్వారా ఆరోగ్యం దెబ్బ తింటుంటిది అని సేంద్రియ వ్యవసాయం ద్వారా కాలుష్యం తగ్గించుకోవాలని తెలిపారు.చెన్నైకి చెందిన మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ వారిచే నిర్వహించిన సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సులో ఇందుకూరుపేట సహాయవ్యవసాయ సంచాలకులు రాజ్ కుమార్ నిర్వహించారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకోవాలి

- సామజికవేత్త మాలకొండారెడ్డి

విశాలాంధ్ర - కావలి: సమాజంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాల పై అవగాహన పెంచుకుని రక్షణ పొందాలని లోకసత్తా ఉద్యమ నమస్త రాష్ట్ర కమిటీ సభ్యుడు యమ్. మాలకొండారెడ్డి కోరారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కొరకు చట్టాలు వచ్చి మూడు దశాబ్దాలు దాటినా అధికారుల అలసత్వం వలన ఇప్పటికీ వినియోగదారులు మోసపోతున్నారని ఆవేదన చెందారు.నేడు ఎక్కడ చుసిన తుకాలలో తేడాలు, కలితిల జోరు, ధరలలో వ్యత్యాసం వలన వినియోగదారులు నిలువునా మోసపోతున్నారని తెలిపినారు.ఈ చట్టాన్ని పటిష్టం గా అమలు చేస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, వినియోదరునికి నాణ్యమైన వస్తువులు అందుతాయని, అలాగే అధికారులలో అవినీతి తగ్గుతుందని తెలిపారు. ముఖ్యంగా వినియోగదారులు హక్కులతో పాటు భాద్యతలు కూడా తెలుసుకుని అన్యాయాలను అవినీతిని ప్రశ్నించినప్పుడే వినియోగదారుల రక్షణ చట్టం ప్రయోజనాలు ప్రజలకు అందుతాయని తెలిపారు.ప్రతి వినియోగదారుడు వస్తువులను కొనేటప్పుడు రసీదులను తీసుకోవాలని కోరినారు. నష్టపోయిన వినియోడాగారుడు, వినియోదరుల ఫోరమ్ లో ఫిర్యాదు చేసి నష్టపరిహారం పొందాలని కోరారు. స్వచ్ఛంద సేవాసంస్థలు, ప్రజాపతినిధులుమరియు అధికారులు కలిసి వినియోగదారులను చైతన్యపరిచి వినియోగదారుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు జరగడానికి నిరంతరం కృషి చేయాలనీ మాలకొండారెడ్డి కోరారు.

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు విస్తృత ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, హెల్పర్లను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలో అధికారులు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ అన్ని ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారన్నారు. మద్ధతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఎవరైనా రైతులను ప్రలోభపెట్టి తక్కువ ధరకు కొనుగోలు చేస్తే వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నామని చెప్పారు. కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఇబ్బందులు ఉండకూ దదని మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి అమలు చేసేందుకు నిరంతరం పర్యవేక్షిస్తు న్నట్లు చెప్పారు. 25వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి 40కోట్ల మేర మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీలు అందజేసి వున్నారని, ఈ విషయంలో రైతులు ఎలాంటి అపోహాలు చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. 3.50 లక్షల గన్నీబ్యాగులు అందుబాటులో వున్నాయని, ధాన్యం సేకరణ ఎక్కువగా వున్న కేంద్రాల్లో గన్నీ బ్యాగులను ముందుగా సిద్ధం చేసి ఉంచుతున్నట్లు చెన్నారు. లారీ, ట్రాక్టర్ అసోసియేషన్లతో సంప్రదించి ప్రస్తుతం ప్రభుత్వం అనుమ తించిన రేట్ల మేరకు వాహనాలు సిద్ధం చేసినట్లు చెప్పారు. 250లారీలు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించేందుకు ఏర్పాటుచేశామని, ఇవి ఎట్టిపరిస్థితిలో జిల్లా దాటివెళ్లకుండా పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. వాహనాలను పర్మినెంట్ జిపిఎస్ కాకుండా టెంపరరీ మాగ్నటిక్ జీపీఎస్‌ను ఏర్పాటు చేసేందుకు ఏజెన్సీని ఎంపిక చేసినట్లు చెప్పారు. దీంతో జీపీఎస్ వాహనాల సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలుకు ప్రకాశం జిల్లా నుంచి 10మంది రైసుమిల్లర్లను కొనుగోలు కేంద్రాలకు అనుసంధానించినట్లు చెప్పారు. ఈ మిల్లుల నుండి ఒక్కొక్క మిల్లుకు 500 మెట్రిక్ టన్నులు సేకరించేలా ప్రతిరోజూ 5000 మెట్రిక్ టన్నుల లక్ష్యం పెట్టుకున్నట్లు చెప్పారు. ఇంకా ఇతర జిల్లాల నుంచి ఆసక్తి గల మిల్లర్లను అనుసంధానిస్తామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 నుంచి 48 గంటల్లోనే డబ్బులను కూడా ప్రభుత్వం రైతుల ఖాతాలకు జమచేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 50శాతం కోతలు పూర్తయ్యాయని, మరో రెండువారాల్లో మరో 50శాతం కోతల పూర్తికానున్న నేపథ్యంలో రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా వుందని చెప్పారు. రైతులకు సంపూర్ణ సహకారం అందిస్తూ కొనుగోలు కేంద్రాల్లో పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, రైతులందరూ దళారుల ప్రలోభాలకు లొంగకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో కొనుగోళ్లకు సంబంధించి రైతుల సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూం నెంబరు 8520 879929ను ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి అంకయ్య, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ అర్జున్‌రావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో నీటి సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవతో ప్రజల నీటి సమస్యకు పరిష్కారం దొరికింది. కొడవలూరు మండలంలోని పాతవంగల్లు పంచాయతీ వడ్డిపాలెం గ్రామంలో ప్రజలు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ పైపులు, తాగునీటి పైపులు ఒకే ప్రాంతం నుంచి వెళ్లడంతో తాగునీటి పైపులు డ్యామేజ్ అయ్యాయి. దాంతో డ్రైనేజీ నీరు తాగు నీటితో కలవడం వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి.. సత్వరమే స్పందించి గ్రామంలో ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. దాంతో స్పందించిన అధికారులు సోమవారం డ్రైనేజీ వెళ్లేందుకు ప్రత్యేక పైపులు ఏర్పాటు చేశారు. తాగునీటి పైపులకు మరమ్మతులు చేయించి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపారు. దాంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యపై వెంటనే స్పందించి పరిష్కరించిన ఎంఎల్ఏ ప్రశాంతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

విద్యుత్ భవనం వద్ద నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏఐటీయూసీ కార్యదర్శి పి శంకర్ కిషోర్ ఆధ్వర్యంలో టౌన్ డిఈ శ్రీధర్ని రూరల్ డీఈ సోమశేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది వారు సానుకూలంగా స్పందిస్తూ ఉన్నతాధికారులకు తెలియచేస్తామని తెలిపినారు అనంతరం మీటర్ రీడర్స్ ప్రధాన కార్యదర్శి షేక్ హజరత్ వలి మాట్లాడుతూఎస్ పిడిసిఎల్ సిఎండి మీటర్ రీడర్లకు ఎస్క్రో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలనినెల్లూరు ఎస్ఈ కి ఉత్తరవలు జారీ చేసిన నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలియజేశారు. మీటర్ రీడర్లకు ఎస్క్రో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని ఇచ్చిన సీఎండీ ఆదేశాల తక్షణమే అమలు చేయాలని ఈనెల 20 వ తారీఖున ఎస్ఈ ఆఫీసు వద్ద జరిగే నిరసన కార్యక్రమాన్ని జిల్లాలోని మీటర్ రీడర్స్ అందరూ హాజరై జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బొద్దుకూరు నవీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి పునామల్లి కృష్ణ, సుబ్రహ్మణ్యం, సమద్, సుబ్రహ్మణ్యం, విజయ సారథి, పని కుమార్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌టీయూ జిల్లా నూతన కమిటీ

- ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: ప్రోగ్రెసివ్ రికగ్నైజడ్ టీచర్స్ యూనియన్ జిల్లా కౌన్సిల్ సమావేశం డాక్టర్ జి విజయ్ కుమార్ మెమోరియల్ నెల్లూరు హాస్పిటల్ నందు యూనియన్ జిల్లా అధ్యక్షులు వల్లూరు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా ఐఎఫ్ఎస్ అధికారి బి శ్రీనివాసులు రెడ్డివిచ్చేసి మాట్లాడుతు తాను కూడా కలువాయి మండలంలో ఉపాధ్యాయునిగా పనిచేశానని ఉపాధ్యాయులు పాత్ర సమాజ నిర్మాణంలో ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను కేవలం బోధనకు పరిమితం చేయాలని ఇతర ఏ పనులు ప్రభుత్వాలు అప్పగించకూడదని చెప్పారు. ఉపాధ్యాయుడు అంటే క్రమశిక్షణకు మారుపేరని అందుకే వారిని ముగ్గురు దేవతల కంటే అనగా బ్రహ్మ విష్ణు మహేశ్వరుల కంటే మిన్నగా భారత సమాజం గుర్తిస్తుందని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గా శ్రీ వల్లూరు క్రిష్ణ రెడ్డిప్రధాన కార్యదర్శి గా సిహెచ్ అజయ్ బాబును ఎన్నుకోవడం జరిగింది జిల్లా కౌన్సిల్ సమావేశనికిఎన్నికల అధికారిగా వై ఎస్ ఆర్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి మోపూరి వెంకట శివారెడ్డి వ్యవహరించారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర సిపిఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్ వ్యవహరించారు. అనంతరం ముఖ్యఅతిథి శ్రీనివాసరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ సుధీర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ షేక్ ఖలీల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు వివిధ మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.